తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి | పెద్దపల్లి | జగిత్యాల

బుధవారం 18 ఫిబ్రవరి 2026 | పేజీలు : 8

Follow :


## ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను

# ప్రజలు వినియోగించుకోవాలి

### జిల్లా ఆసుపత్రిను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో ఉన్న జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష 24 లక్షల రూపాయలతో కంటి శస్త్ర చికిత్స విభాగంలో నూతనంగా కొనుగోలు చేసిన ఫాకో యంత్రం పని తీరు వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. కంటి శస్త్ర చికిత్స లను అత్యాధునిక పద్ధతుల్లో విజయవంతంగా చేసేందుకు వినియోగించే ఈ ఫాకో యంత్రం పెద్దపెల్లి జిల్లాలోలోనే ప్రథమంగా ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేయడం జరిగిందని అవసరమైన ప్రజలు దీనిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట అదనపు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, కంటి శస్త్ర చికిత్స నిపుణులు డా సబిహా సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లో లభించుచున్న యూరాలజీ సేవలు, లాప్రోస్కోపిక్ సర్జరీ సేవలు , హిస్టెరెక్టమీ, డెలివరీలు, స్కానింగ్ మరియు టిఫా స్కానింగ్ ,

మిగతా 8లో



## ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో

# పూర్తి చేయాలి

### పాఠశాల అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పాఠశాలలో చేపట్టిన

మిగతా 8లో




# స్వరాష్ట్ర సాధకులు కేసీఆర్..

- తెలంగాణ అస్తిత్వ శిఖరం..
- తెలంగాణ ఆత్మగౌరవ జెండాను ఢిల్లీ కోటపై ఎగరేసిన ధీశాలి..
- రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..

**గోదావరిఖని, జనంసాక్షి :** బీఆర్ఎస్ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అని రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు.తెలంగాణ జాతిపిత, ఉద్యమ ప్రగతి రథసారధి, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 72వ జన్మదినం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదానం శిబిరం నిర్వహించారు.అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసిఆర్ అని,ఇలాంటి నాయకుడు ప్రజల ఆశీస్సులతో దేవుని దయతో నిండు నూరేళ్లు జీవించి, తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని మనస్ఫూర్తిగా కోరారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమంలో ముందుకు సాగిందని చెప్పారు.ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందించిన ఘనత కేసీఆర్‌దన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ దాని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం జూడో కప్‌కు

# బొప్పాపూర్ విద్యార్థులు



**ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17,(జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సీఎం కప్‌కు ఎన్నికయ్యారు. రాజన్నసిరిసిల్ల జిల్లా మిని స్టేడియంలో ఈనెల 13న జరిగిన జూడో పోటీలలో ప్రథమ స్థానంలో గోల్డ్ మెడల్ సాధించారు. పాఠశాలలోని విద్యార్థినీలు 36 కేజిల విభాగంలో 8వ తరగతి చదువుతున్న భూక్య ప్రవళిక, 40 కేజిల విభాగంలో 9వ తరగతి చదువుతున్న మల్లంగారి స్వాతిక, దొంతరవేణి నిత్యశ్రీ 44 కేజి, అతికం హిమశ్రీ 6వ తరగతి 48 కేజి, రమావత్ వెన్నెల 9వ తరగతి 40 కేజిలు, విద్యార్థులు చిందు లవకుమార్ 7వ తరగతి 35 కేజి, నిమ్మల మృదన్ 8వ తరగతి 50 కేజిలలో రాష్ట్రస్థాయి జూడో సీఎం కప్‌కు ఎన్నికయ్యారు. ఈనెల 18న హైదరబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో రాష్ట్రస్థాయి సీఎం కప్‌లో పాల్గొనున్నారని జూడో కోచ్ మర్వాడి సుదర్శన్, అసిస్టేంట్ ఓరగంటి రామకృష్ణ తెలిపారు. జూడోకు అవసరమైన పరికరాలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని జూడో కోచ్ మర్వాడి సుదర్శన్ అన్నారు. నాయకులు, అధికారులు పట్టించుకొని అవసరమైన పరికరాలు సమకూర్చాలని తెలిపారు. గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి - శ్రీనివాస్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మధు మాలతి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి పిల్లలకు చదువులతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యం ఉండాలని, క్రీడాలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసము ఉంటుందని, తల్లిదండ్రులు వీరిని ప్రోత్సహించాలని సర్పంచ్ ఇల్లేందుల గీతాంజలి ఉపాధ్యాయులకు సూచించారు.

# మహాశివరాత్రి ఉత్సవాల్లో 2.59 లక్షల మందికి పైగా దర్శనం

**వేములవాడ, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఫిబ్రవరి 14, 15 మరియు 16 తేదీలలో జరిగిన మూడు రోజుల జాతరలో మొత్తం 2,59,598 మంది భక్తులు భీమేశ్వర స్వామిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. శివనామ స్మరణతో భీమన్న ఆలయ ప్రాంగణం మారుమోగింది. ?రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన భక్తులు క్యూలైన్లలో గంటల తరబడి వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు , సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఇంత పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చినప్పటికీ, పకడ్బందీ ఏర్పాట్లతో దర్శనాలు సాఫీగా సాగాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారుల సహకారంతో విజయవంతమైందని తెలిపారు.



ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు కార్యాలయం వద్ద మంగళవారం మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదినం సందర్భంగా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, సెస్ డైరెక్టర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరిలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ తన ప్రాణాలను లెక్కచేయకుండా ఉద్యమాన్ని కొనసాగించి రాష్ట్ర ప్రజల చిరకాలవాంచను సాధించారన్నారు.



## ముత్తారంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ముత్తారం ఫిబ్రవరి 17(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి రాష్ట్ర సాధకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల ముత్తారం మాజీ ఎంపీపీ లక్కారం సర్పంచ్ అత్తే చంద్రమౌళి,మాజీవైస్ ఎంపీపీ ముత్తారం గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు,మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్ కలసి కేక్ కట్ చేసి,స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రం కోసం కేసీఆర్ ప్రాణత్యాగానికి సిద్ధపడి తెలంగాణ సాధించారని తెలిపారు.తెలంగాణలో అన్నివర్గాలకు సమన్యాయం చేసిన ఘనత కేసీఆర్కే దక్కిందన్నారు.తెలంగాణ రైతును రాజు చేయాలని ఉద్దేశంతో రైతుబంధు రైతుబంధు పథకం తీసుకొచ్చిన ఘనత కల్వకుంట్ల చంద్ర శేఖర రావుకు దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జంగపెల్లి రమేష్,గిరి వీరేందర్,సల్ల సమ్మ రవి,అలువోజు రవీందర్,చెల్కల కిషన్,తాత బాలు,ఊట్ల తోపాటు తదితరులు పాల్గొన్నారు

## నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు

### ప్రతి ఒక్క వార్డు సభ్యులు శిక్షణ కార్యక్రమానికి హాజరు కావాలి

### ఎంపీడీవో చిరంజీవి



**రాయికల్ జనం సాక్షి:**రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని రైతు వేదిక ఆవరణంలో మండలంలో కొత్తగా కొలువుదీరిన వార్డు మెంబర్లకు పాలనపై పట్ల సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వారికి పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించేందుకు శిక్షణ తరగతులు నిర్వహించారు.... ఇందులో భాగంగా మండల అభివృద్ధి అధికారి బి. చిరంజీవి ఆధ్వర్యంలో ట్రైనింగ్ అధికారులు వార్డు సభ్యులకు ట్రైనింగ్ క్లాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... చట్టంపై అవగాహన కోసమే...

2018 పంచాయతీ రాజ్ చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఎంపీడీవో చిరంజీవి పేర్కొన్నారు. గ్రామాల్లో పాలన పారదర్శకంగా సాగాలన్న, నిధుల వినియోగం సక్రమంగా ఉండాలన్న చట్టంలోని నిబంధనలు తెలియాలన్నారు. గ్రామపంచాయతీ వార్డు సభ్యులకు ఐదు రోజులు శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చిరంజీవి,ఎంపీవో సుష్మ , ట్రైనింగ్ అధికారులు, అల్లిపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్,గ్రామ సర్పంచ్ ఎంభారీ గౌతమి వెంకటేష్, ఉప సర్పంచ్ గురు లింగం మఠం వినయ్, మండలంలోని గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామాల కార్యదర్శి, ఉప సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షులు లుక్క గంగాధర్‌కు సన్మానం



**కమ్మర్పల్లిఫిబ్రవరి17(జనంసాక్షి)**మండల ఫోటో ఒవీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఫోటోఒవీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులుగా నియమితులైన లుక్క గంగాధర్ ను పూలమాలతో, శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం లుక్క గంగాధర్ శిష్యులు శాలువా మెమొంటో తో ఘనంగా సత్కరించారు.అలాగే గురువుగారికి పాదాభివం దనం చేసి ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా లుక్క గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఫోటోగ్రాఫర్ఒ వీడియో గ్రాఫర్ తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం లో తమ విధిగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు.రాష్ట్ర సంక్షేమ సంఘం సభ్యత్వం తీసుకోవడం ద్వారా ఫోటో ఒ వీడియో గ్రాఫర్లకు ఫోటోగ్రాఫ్ లో వస్తున్న ఆధునాతన టెక్నాలజీ మెళుకువలకు సంబంధించి చాలా విషయాలు క్షుణ్ణంగా తెలుస్తాయని తద్వారా నాణ్యమైన ఫోటోగ్రఫీని కస్టమర్లకు అందించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంగరి రవీందర్, ఉపాధ్యక్షులు సారా ప్రవీణ్,ప్రధాన కార్యదర్శి పసుపుల ఫోటోగ్రాఫర్స్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అవతరణ, సంక్షేమాభివృద్ధి కోసం పాటుపడిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

### టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య

### టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరి రవీందర్ రావు

### ఎం,సీ,ఎస్ చైర్మన్ జిందం కళ



**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 17 (జనం సాక్షి)** తెలంగాణ రాష్ట్ర సంక్షేమాభివృద్ధి కోసం అహర్నిశలు తపించిన వ్యక్తి, తెలంగాణ ముద్దుబిడ్డ, బి,ఆర్, ఎస్ అధినేత కేసిఆర్ అని బి ఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య కొనియాడారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్ లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి మొక్కలు నాటి పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం స్థానిక నేతన్న విగ్రహం వద్ద టెస్కాబ్ మాజీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి, సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, టిఆర్ఎస్ నాయకులు జిందం చక్రపాణి, తోట ఆగయ్యలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు, తదనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా, తెలంగాణ అవతరణ కోసం ఎవరెన్ని కుట్రలు చేసినా ఉద్యమాన్ని నడిపిన మహోన్నత వ్యక్తి కెసిఆర్ అని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసమే కాకుండా ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్ది సంక్షేమ ఫలితాలు అందించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మాజీ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, గూడూరి ప్రవీణ్ ఇజ్జగిరి, గుగులోతురేణ, బూర బాబి, తాటి వెంకన్న, దార్నం అరుణ, మాజీ జెడ్పీటీసీ అరుణ, టిఆర్ఎస్ నాయకులు, టిఆర్ఎస్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొనుగోలు చేయడం రాని రైతులు ఎరువుల డీలర్‌ను సంప్రదించాలి



### మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్

**జమ్మికుంట ,ఫిబ్రవరి 17 (జనం సాక్షి):**ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ లో యూరియా కొనుగోలు చేయడంరాని రైతు అందుబాటులోని ఎరువుల డీలర్ వద్ద కూడా నమోదు ప్రక్రియను తెలుసుకోవచ్చని జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ తెలిపారు. మంగళవారం రైతులను ఉద్దేశించి షేక్ ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్" ప్లే స్టోర్" నుండి డౌన్లోడ్ చేసుకొని, వారి యొక్క పట్టా పాస్ బుక్ కు లింక్ ఉన్న మొబైల్ నెంబర్ తో లాగిన్ అయ్యి రైతు సాగు చేస్తున్న పంటను నమోదు చేసి బస్తాలను బుకింగ్ చేసు కోవాలని తెలిపారు.ప్రతి రోజు ఉదయం 6 గంటలకు యాప్ ఓపెన్ అవుతుందని తెలిపారు. మండలానికి వచ్చిన యూరియా బస్తాలను ఉదయం 8 గంటలకు, మధ్యానం 12 గంటలకు, సాయంత్రం 4 గంటలకు మాత్రమే యాప్ లో నమోదు చేయాలని డీలర్లను ఆదేశించారు.తద్వారా రైతులు రోజంతా యాప్ లో బస్తాల కొరకు వేచి ఉండవలసిన అవసరం ఉండదని తెలిపారు.కౌలు రైతులు తమ మొబైల్ నుండే వారు సాగుచేస్తున్న కౌలు భూమిని యాప్ లో తమ పేరుపై నమోదు చేసుకొని బస్తాలను బుకింగ్ చేసుకొన వచ్చున్నారు.పట్టాదారు మరణించిన సందర్భంలో అట్టి భూమి సాగుదారులు వారి పేరుపై "ఆప్" నందు నమోదు చేసుకొని బస్తాలను బుకింగ్ చేసుకొనవచ్చున్నారు.పంట సాగు విస్తీర్ణం బట్టి మాత్రమే యూరియా బస్తాలను ఇవ్వడం జరుగుతుందని, ఈ పంటకాలంలో ఇప్పటి వరకు కొనుగోలు చేసిన బస్తాలను లెక్కించి అర్హత కలిగిన మిగిలిన బస్తాలను రైతుకు అందించడం జరుగు తుందని, రైతు కచ్చితంగా తను సాగు చేసిన పంటను మాత్రమే యాప్ నందు నమోదు చేయాలని, వరి పంటకు 2.5 బస్తాలు, మొక్కజొన్నకు 3 బస్తాలు పంటకాలానికి ఇవ్వబడతాయి అని తెలిపారు.యాప్ లాగిన్ సమస్య ఎదురైతే ఎరువుల డీలర్ ను కానీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని కానీ సంప్రదించాలని తెలిపారు.

## నష్టపరిహారం కోసం రోడ్డెక్కిన రైతులు

**ముత్తారం ఫిబ్రవరి 17(జనంసాక్షి)** జాతీయ రహదారి నిర్మాణం కోసం భూములు కోల్పోయిన రైతులకు విడుతల వారిగా చెల్లించే నష్టపరిహారం అందకపోవడంతో మంగళవారం రైతులు రోడ్డెక్కి నిరసన తెలిపారు.ముత్తారం మండలం లక్కారం గ్రామ శివారులోని జాతీయ రహదారిపైన రైతులు టెంట్ వేసి బైటాయించారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గ్రామంలోని రైతులకు సంబంధించిన బావుల నష్టపరిహారం చెల్లింపులో జరుగుతున్న అన్యాయంపై ఆందోళన వ్యక్తం చేస్తూ, రోడ్డు పనులను అడ్డుకుని రోడ్డుపై బైటాయించామని తెలిపారు.అనేక నెలల నుండి తాము నష్ట పరిహారం కోసం కలెక్టరేట్ తోపాటుగా ముత్తారం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు.తమ పొలాల్లో రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభమైన బావుల నష్టం పరిహారంలో రైతులకు అన్యాయమే జరుగుతుందని అన్నారు. గతంలో కొంతమందికి రైతులకు పూర్తిస్థాయిలో పరిహారం అందజేసి,మాకేందుకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించకుండా ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు బావుల డబ్బులు మొత్తం చెల్లించే వరకు పనులు జరగనివ్వమని అన్నారు. పెద్దపెల్లి జిల్లా కలెక్టర్,మంథని ఆర్డీవో సంఘటన స్థలాన్ని పరిశీలించి సమస్యలను పరిష్కరించేంతవరకు ధర్నాను విరమింపబోమని తెలిపారు. సంఘటన స్థలానికి ముత్తారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరేన్ సాయి చేరుకొని రైతులకు నచ్చజెప్పి ధర్నాను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో తాళ్ళపెల్లి విష్ణు, జంగపెల్లి కుమారస్వామి,బర్ల లింగయ్య,కంప మోహన్, తోపాటు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**వీణవంక ఫిబ్రవరి 17 (జనం సాక్షి)** వీణవంక మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మంగళవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 72వ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, టపాసులు కాల్చి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి, సర్పంచులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు మరిఎన్నో జన్మదిన వేడుకలు చేసుకోవాలని వారు కోరారు.రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని వారికి జన్మదిన వేడుక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ముసిపట్ల తిరుపతిరెడ్డి,సర్పంచులు తిరుపతి,వార్డ్ మెంబర్ నీల శ్రీకాంత్,తోపాటు ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నా

**సుల్తానాబాద్ ప్రజలు అభివృద్ధికి ఓట్లు వేశారు**

**మరింత అభివృద్ధి చేస్తా**

**బిరుదు రాజమల్లు రుణం తీర్చుకున్నా**

**అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నేతలు**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** తాను గతంలో ఇచ్చిన మాటకు కట్టుబడి స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు కుమారుడైన రాధాకృష్ణకు మున్సిపల్ చైర్మన్గా అవకాశం కల్పించాలని, వైస్ చైర్ పర్సన్ గా సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు అంతటి పుష్పలతకు అవకాశం కల్పించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని, 53/1/2 శాతం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికినందుకు ఎమ్మెల్యే విజయ రమణారావు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికే రెండు సంవత్సరాల కాలంలో సుల్తానాబాదును అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, రానున్న మూడు సంవత్సరాల కాలంలో సుల్తానాబాద్ అభివృద్ధి ఎవరు ఊహించని విధంగా ఉంటుందని ఎమ్మెల్యే విజయ విజయ రమణారావు స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల బీ ర్ యస్ పాలనకు విధ్వంసానికి నేడు జరిగిన మున్సిపల్ ఎన్నికలు చెంపపెట్టు అని, ఐదుసార్లు ఓట్లు వేసుకున్న బీ ర్ యస్ ప్రభుత్వం సుల్తానాబాద్ ను విధ్వంసం చేయడమే కాకుండా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తరలించుకుపోయారని ధ్వజమెత్తారు. తాను మాట ఇచ్చిన ప్రకారం సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా స్వర్గీయ బిరుదు రాజమల్లు కుమారుడు బిరుదు రాధాకృష్ణకు ఇచ్చి బిరుదు రాజమల్లు రుణం తీర్చుకున్నానని స్పష్టం చేశారు. నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో రానున్న రోజులలో అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఆదర్శంగా నిలవాలని, సుల్తానాబాద్ మున్సిపల్ను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఎమ్మెల్యే విజయరమణారావు సూచించారు.

## విజయం సాధించిన కౌన్సిలర్ అభ్యర్థుల ప్రమాణ స్వీకారం



**సుల్తానాబాద్, 17(జనం సాక్షి):** జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన 15 వార్డు కౌన్సిలర్ అభ్యర్థులను మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రిసైడింగ్ అధికారి వీర బుచ్చయ్య మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఒకటవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఈర్ల స్వరూప శేఖర్, రెండవ వార్డ్ కౌన్సిలర్ గాజుల రాజమల్లు మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ నాలుగవ వార్డు కౌన్సిలర్ బిరుదు కృష్ణ ఐదో వార్డ్ కౌన్సిలర్ గరిగే శోభారాణి శ్రీనివాస్ ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ ఎనిమిదవ వార్డు కౌన్సిలర్ చింతల రాజు తొమ్మిదవ వార్డు కౌన్సిలర్ తొ ద్రికొండ ప్రభాకర్ 11వ వార్డు కౌన్సిలర్, 12వ వార్డు కౌన్సిలర్ అమిరిశెట్టి శ్రావణి రాకేష్ 13వ వార్డు కౌన్సిలర్ సి ద్ధ తిరుపతి 14వ వార్డు వేగోలం పద్మ అబ్బయ్య గౌడ్ 15వ వార్డు కౌన్సిలర్ దాసు రవీందర్ ప్రమాణ స్వీకారోత్సవం చేశారు.

## బాకం సాయికిరణ్‌ఉట్ల వర ప్రదీప్ ప్రమాణ స్వీకారం



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** ఈనెల 11న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భాకం సాయికిరణ్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని ప్రమాణ స్వీకారం చేశారు. అంతేకాకుండా ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా ఉట్ల వర ప్రదీప్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్ర మంలో పాల్గొనగా,ప్రిసైడింగ్ అధికారి వీర బుచ్చయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ ప్రజలు తమపై నమ్మకంతో వార్డు కౌన్సిలర్ గా గెలిపించినందుకు జీవితాంతం రుణపడి ఉంటామని వార్డులో ఏసమస్యఉన్న తమదృష్టికితీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తామన్నారు.

# అంబరాన్ని తాకేలా కేసీఆర్ జన్మదిన సంబరాలు



తెలంగాణ జాతిపిత గ అభివర్ణించిన పార్టీ శ్రేణులు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** ఉద్యమ రథసారథి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు అంబరాన్ని తాకేలా నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ నిర్వహించిన అనంతరం పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఏకైక లక్ష్యంగా చావు నోట్లో తలపెట్టి 12 సంవత్సరాలు నిర్విరామ పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన జాతిపిత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావని అన్నారు. రాష్ట్రాన్ని సాధించి తొమ్మిది ఏళ్ళ ప్రజలకు ఏ కష్టం రాకుండా పెద్ద కొడుకుల రాష్ట్రాన్ని పాలించాడని దేశం మెచ్చే స్థాయికి తెలంగాణను తీసుకు వచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. దేశంలో ఎక్కడలేని విధంగా అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అగ్ర భాగాన నిలిపిన గొప్ప నాయకుడని అన్నారు. ప్రజల కోసం నిర్విరామం తపించి అపర భగీరథ ప్రయత్నం చేసి సఫలీకృతం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. కెసిఆర్ చేసిన అభివృద్ధి నేడు రాష్ట్రంలో విరాజిల్లుతోందని ప్రస్తుతం పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇచ్చి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు సంవత్సరాల కాలం లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని తిరిగి తెలంగాణ ప్రజలు కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా తిరిగి అధికారం చేపడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పాల రామారావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, మండల పార్టీ కన్వీనర్ బోయిని రాజ మల్లయ్య,తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సర్పంచులు దీకొండ భూమేష్ కుమార్, ఓజ్జు సంపత్, బోయిని శ్రీనివాస్ చొప్పరి అంజయ్య, పార్టీ శ్రేణులు సుర శ్యామ్, ఉప సర్పంచ్ గుర్రం శ్రీనివాస్ గౌడ్,తిప్పారపు దయాకర్, ఎండి సాజిద్, కోడం అజయ్, సంజీవరెడ్డి, గట్టు మొలుగూరి అంజయ్య గౌడ్, గరిగంటి కుమార్ బాబు కంపల్లి రాజులతోపాటు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌దే

**16వ డివిజన్ కార్పోరేటర్ మందల రమాకిషన్ రెడ్డి**



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్‌దేనని 16వ డివిజన్ కార్పోరేటర్ మందల రమాకిషన్ రెడ్డి అన్నారు. మంగళవారం కాలని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తెలంగాణ చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడులను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ జాతిపిత కెసిఆర్‌యని, తెలంగాణ జాతికి జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ ప్రజల దృష్టికి తీసుకెళ్లి తెలంగాణ జాతిని జాగృతపరిచి తెలంగాణ ఉద్యమాన్ని బలోపేతం చేసి ప్రాణాలకు తెగించి తెలంగాణ వచ్చుడో కెసిఆర్ చచ్చుడో అనే విధంగా ఉద్యమాన్ని ఉద్ధృతపరిచారన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిపెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. సాధించిన తెలంగాణకు తొలి ముఖ్య మంత్రిగా ఎన్నికై పిల్లలకు, యువకులకు, విద్యార్థులకు, కార్మికులకు, కర్షకులకు, వికలాంగులకు, మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేశారని తెలిపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నో అబద్దాలు చెప్పి అమలు కానీ, హామీలు ఇచ్చి ప్రజలను అయోమయపరిచి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కాక తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకతతో అసహనంతో ఉన్నారన్నారు ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ని ఎన్నుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారని అన్నారు.. తెలంగాణ జాతిపిత కెసిఆర్ పక్షాన తెలంగాణ ప్రజలకు జన్మదిన తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కెసిఆర్ ఆరోగ్యంగా ఉండాలని, తెలంగాణ ప్రజలంతా కోరుకుంటున్నారని అన్నారు. పట్టణ అధ్యక్షుడు మేడి సదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కార్పోరేటర్స్ బుర్ర శశికళముత్యాలు, తాళ్ల చిన్నరాజయ్య, దాసరి బాలరాజు, గూడెల్లి రాంచందర్, కటకం సతీష్, ఎరవెల్లి గోపాల్ నాయక్, గొడిసెల రవి, బేతి చంద్రయ్య, ముక్కెర మొగిలి ,అమ్మనగంటి శ్రావణ్, కుమార్‌యాదవ్, రాగూర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ టెండర్లను పనులు నిర్వహించే బాధ్యత తమకే కేటాయించాలి

**సింగరేణి ఫారెస్ట్రీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్**



**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఫారెస్టు టెండర్లను ఫారెస్టు పనులను నిర్వహిస్తున్న వారికే కేటాయించాలని సింగరేణి ఫారెస్ట్రీ డెవలప్ మెంటు కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సుంకర విజయ్‌కుమార్ యాజమాన్యాన్ని కోరారు. మంగళవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సింగరేణి వ్యాప్తంగా 2026 సంవత్సరానికి పిలుస్తున్న నర్సరీ,పార్కులు నిర్వహణ టెండర్లను ఆసక్తిగల బిడ్డర్స్ పేరుతో పిలుస్తున్నారని, ఆదే విధంగా నర్సరీ నిర్వహణ టెండరులో, నర్సరీలో పని చేస్తున్న కార్మికులకు సీఎంపీఎఫ్, బోనస్‌తో కూడిన వేతనాలు ఇవ్వాలనే నిబంధనతో పిలుస్తున్నారని అన్నారు. ఆ ఎస్టిమేషన్ టెండరులో సీఎంపీఎఫ్, బోనస్ ఎంత మందికి అమలు చేయాలనే విషయంకానీ, దానికి సంబంధించిన బడ్జెట్ పొందుపర చలేదన్నారు. అట్టి విధానంతో టెండరు పొంది పనులు నిర్వహిస్తే నష్టం జరుగుతుందన్నారు. గత 30 సంవత్సరాలుగా ఫారెస్టునే నమ్ముకుని పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్టర్లకే టెండర్లు కేటాయించాలని కోరారు. అనుభవం లేని వారికి టెండర్లు కేటాయిస్తే వారే ఆర్థికంగా నష్టపోతారని అన్నారు. ఫారెస్టు టెండరు సమస్యలను పరిష్కరించిన తరువాతనే నర్సరీ, పార్కులు టెండర్లను వెంటనే పిలువాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గుడి నారా యణ రెడ్డి, వేగోళపు అంజయ్య, మహేంద్రాచారీ తదితరులు పాల్గొన్నారు.

# దొంగలుగా భావించడం సరియైంది కాదు

**మాజీ సర్పంచ్ చాట్ల సదానందం**

**యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** మొన్న జరిగిన రామగుండం కార్పోరేషన్ ఎన్నికల్లో ఓటమి చెందిన స్వరూపశ్రీనివాస్‌గౌడ్ మమ్ముల్ని దొంగలుగా చిత్రీకరించడం సరియైంది కాదని మాజీ సర్పంచ్ చాట్ల సదానందం అన్నారు. మంగళవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన ఓటమికి మేమే బాధ్యులమని ఇష్టానుసారంగా మాట్లాడటం మానుకోవాలని శ్రీనివాస్‌ని హెచ్చరించారు. కార్పోరేషన్ ఎన్నికల్లో కార్పోరేటర్‌గా పోటీ చేయడానికి బి-ఫారమ్ తెచ్చుకునే విషయం తమకు చెప్పలేదన్నారు. అతను వివిధ పార్టీల నుండి బి-ఫారమ్ తెచ్చుకున్నాడని, చివరికి మమ్ములను సంప్రదించకుండా కాంగ్రెస్ తరుపున బి-ఫారమ్ తెచ్చుకుని పోటీ చేశారని తెలిపారు. మేము బీఆర్ఎస్ అభ్యర్థికి సహకరించామని, తాము ఏలాంటి పార్టీ కండువా కప్పుకోకుండా ప్రచారం చేశామన్నారు. శ్రీనివాస్‌గౌడ్ ఎన్నో పార్టీలు మారాడని, ఇటు మంథని మాజీ శాసన సభ్యుడు పుట్టమధును, కోరుకంటి చందర్‌ను కలిసాడని తెలిపారు. తాను ఓటమి చెందడానికి మమ్ములను బాధ్యులు చేస్తూ బాదానం చేస్తున్నాడన్నారు. ఇప్పటికైనా తాను పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో శనిగరం తిరుపతి, శీలారపు లక్ష్మణ్, పూసాల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ చట్టంపై అవగాహన తప్పనిసరి

### ఉప సర్పంచ్, వార్డు సభ్యుల శిక్షణ తరగతుల్లో ఎంపీడీవో ప్రియాంక



**మంథని, (జనంసాక్షి) :** గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులందరికీ గ్రామపంచాయతీ చట్టంపై అవగాహన తప్పనిసరి అవసరమని కమాన్ పూర్ ఎంపీడీవో ప్రియాంక, ఎంపీఓ సౌమ్య లు తెలిపారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2026 నందు గెలుపొందిన ఉపసర్పంచ్ లకు ఐదు రోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. గ్రామపంచాయతీ చట్టంపై ప్రత్యేకంగా శిక్షణ పొందిన మంథని మండలం మల్లేపల్లి పంచాయతీ కార్యదర్శి పిడుగు రవి, రామగిరి మండలం ఆదివారంపేట పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్, కమాన్ పూర్ మండలం గుండారం, నాగారం పంచాయతీ కార్యదర్శులు బచ్చల ప్రసాద్, రామ్మోహన్ లు ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులకు గ్రామపంచాయతీ చట్టం పై అలాగే పాలకవర్గ సభ్యుల అధికారాలు, విధులు, బాధ్యతలపై అవగాహన కల్పించారు.

## కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆటో డ్రైవర్లకు హెల్త్ కార్డులు పంపిణీ



**ముస్తాబాద్ ఫిబ్రవరి 17( జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొంపల్లి సురేందర్రావు ఆధ్వర్యంలో కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఆటో డ్రైవర్లకు హెల్త్ కార్డులు పంపిణీ చేశారు అన్నదానం చేసిన మాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు మాట్లాడుతూ మండలంలో 240 మంది ఆటో డ్రైవర్ లకు ఆరోగ్యానికి సంబంధించిన ఐదు లక్షల ఇన్సూరెన్స్ కొరకు కేటీఆర్ సొంత డబ్బులు ఇన్సూరెన్స్ కు అందించడం జరిగింది. ఆటో డ్రైవర్ కుటుంబాన్ని పోషించడం కొరకు ఉదయం 6 గంటల నుండి రాత్రి వరకు కష్టపడుతూ ఆటో నడుపుతూ ప్రాణాలను ప్రకంగా పెట్టి జీవనం సాగిస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పొట్ట మీద కొట్టింది. ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 రూపాయలు అందిస్తామని మాట ఇచ్చారు. మాట తప్పిన ముఖ్యమంత్రి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ఒకటి కూడా పూర్తి కాలేదు. రెండు లక్షల రుణమాఫీ పూర్తి లేదు. వృద్ధులకు వికలాంగులకు, వితంతులకు, పింఛన్లు తెస్తామని మాట చెప్పారు. అన్నారు ఈ కార్యక్రమంలో మండల ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు బాధ వేణి బాలెళ్ళు గౌడ్ , ఉపాధ్యక్షులు గొట్టే శ్రీహరి, ప్రధాన కార్యదర్శి సంతోష్ రెడ్డి, ఎండి సెకిల్, మండలంలో ఉన్నటువంటి వివిధ గ్రామాల ఆటో యూనియన్ సభ్యులు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి రెడ్డి, మాజీ ఎంపీపీ అక్క రాజు మాజీ సర్పంచి సడిమెల ఎల్లం, మింగని స్వర్ణ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రాసుమడుగు సంతోష మనోహర్, ఎండి అన్వర్, పల్లె సత్యం గౌడ్, పల్లె ఆనందు, బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మల్లాపూర్ మండల కేంద్రంలో ఘనంగా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారి జన్మదిన వేడుకలు



**మల్లాపూర్, ఫిబ్రవరి17 (జనంసాక్షి)**మండల కేంద్రంలోని భారత మాత కూడలి వద్ద బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాయకులు తెలంగాణ ఉద్యమ నాయకులు,రాష్ట్ర సాధకులు,తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం పురస్కరించుకుని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి కేసీఆర్ గనిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.అనంతరం మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి కేసీఆర్ నిండు నూరేళ్లు జీవించాలని,త్వరలోనే తొలి ముఖ్యమంత్రి తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నట్లు జై కేసీఆర్, లాంగ్ లివ్ కేసీఆర్ అంటూ నినాదాలతో మారుమోగాయి.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు సెంట్రింగ్ లక్ష్మణ్,తోట మాధురి రాజారెడ్డి,తీట్ల లాహరి రాజేష్,ఉప సర్పంచులు మద్దెల నర్సయ్య,సేగంటి మారుతి,జగ్గుల గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు బండి లింగ స్వామి,కల్లెడ గంగాధర్,అచ్చ చిన్న రాజాం,విజయ్ నాయకులు,దేవా మల్లయ్య, బిట్ల నరేశ్,దశరెడ్డి, ఖైరి రవికుమార్ యాదవ్,రాకేష్,యాదవ్,శరత్ గౌడ్,మద్దెల స్వామి,దానవేని శేఖర్,కదుర్క నర్సయ్య,గౌరు నగేష్,గంగ రాజాం,రాజేశ్వర్,గోవింద్ నాయక్,గంగారెడ్డి,రామా గౌడ్, రఫీ,శ్రీరాముల సురేష్ తదితరులు బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**జనం సాక్షి రాయికల్ :**మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి కేసీఆర్ చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల,పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్,ఎలగేటి అనిల్ కుమార్,మున్సిపల్ చైర్మన్ కట్కం రవిందర్,పార్టీ మండల కో-ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్

**సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 17 (జనం సాక్షి)** తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ సంక్షేమ అభివృద్ధికి పాటు పడ్డారని 6వవార్డ్ కౌన్సిలర్ దూడం రజని శ్రీనివాస్ అన్నారు. సిరిసిల్లలోని నెహ్రూ నగర్ లో దూడం రజని శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేసీఆర్ 72వ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ కోసం అహర్నిశలు ఉద్యమాలు చేసి తెలంగాణ వచ్చేంతవరకు పోరాడారని ఆయన ఫలితంగా మనం సంక్షేమ ఫలితాలను అందుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర బాబి, కట్ల సంజీవ్, తాటి వెంకన్న, పోరండ్ల రమేష్, గోపి, మధు, మహేష్, అరుణ్, బూట్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న బస్టాండ్‌ను మినీ బస్టాండ్ గా మార్చాలి

### మాజీ ఎంపీటీసీ వేడుకోలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లా బిబిపేట మండల కేంద్రం లో ఉన్న బస్టాండు ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్నది కావున ప్రభుత్వం వెంటనే మినీ బస్టాండ్ గా మార్చాలని మాజీ ఎంపీటీసీ కొరివి నీరజ నరసింహులు, మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 9 గ్రామాల ప్రజలు ఈ బస్టాండ్ లో ఉంటారని, వర్షాకాలం లో ఎప్పుడు కూలే సమయం ఉందో ఎవరికి తెలువదని కావున తొమ్మిది గ్రామాల ప్రజలు ఈ బస్టాండ్ లో ఎప్పుడు వందల మంది ఇక్కడినుండే ప్రయాణం సాగిస్తారని, ప్రభుత్వం బిబిపేట బస్టాండ్ ను ఎన్ని ఇబ్బందులు వచ్చిన ప్రజలను ఆదుకోవాలని ఇక్కడి నుండి సిద్దిపేట, సిరిసిల్ల, దుబ్బాక, రామాయంపేట్, మెదక్, కామారెడ్డి, హైదరాబాద్, ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తారని, అన్నారు. కావున బస్సులన్నీ ఈ బస్టాండ్ ముందు నిలిచి ఉంటాయని కావున బాగు చేయించాలని కోరారు. ప్రస్తుతం మున్సిపల్ ఎన్నికలు ముగిశాయని కావున ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికలు వచ్చే లోపల వెంటనే ప్రభుత్వం మినీ బస్టాండ్ గా ఏర్పాటు చేయాలని మాజీ ఎంపీటీసీ నీరజ నర్సింలు ప్రబుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలకు అపాయం కాకుండా అలాగే ఇక్కడ విద్యుత్ వైర్లు తగిలి కరెంట్ షాక్ కలిగే ప్రమాదాలు కూడా ఉన్నాయని పెద్ద స్తంభాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయాలని ప్రజలు కూడా ఎక్కడికి పోవాలన్నా ఈ బస్టాండ్ చివరిది కావున మారు మూల ప్రాంతం కావున ఎంపీటీసీ జెడ్పిటిసి కే ముం దు తెలుపు తారనిప్రభుత్వంవెంటనేచర్యలుతీసుకోవాలని కోరుకుంటున్నామన్నారు.

## ఏరియా ఆసుపత్రిని కాయకల్ప బృందం పరిశీలన



**ఆర్మూర్,ఫిబ్రవరి 17(జనంసాక్షి):**ఆర్మూర్ పట్టణంలోని ఏరియా ఆస్పత్రిని మంగళవారం డాక్టర్ శ్రీనివాస్ వారి కాయకల్ప బృందం సందర్శించింది.ఎల్లారెడ్డి ఆస్పత్రి నుండి వచ్చిన నలుగురు సభ్యులు తొలుత అన్ని విభాగాల వైద్యాధికారులు,సిబ్బందితోసమావేశమయ్యారు.అనంతరం ఆస్పత్రిలో పలు విభాగాలను పరిశీలించారు.రోగులతో మాట్లాడుతూ వైద్య సేవల తీరును తెలుసుకున్నారు.పారిశుద్ధ్యం,ఐజెనిక్,వేస్ట్ మేనేజ్మెంట్,ఇన్ఫెక్షన్ కంట్రోల్,సపోర్ట్ సర్వీసు,ఐజిన్ ప్రమోషన్,ఆస్పత్రి పరిసరాల వంటి విభాగాల నిర్వహణ అంశాలను పరిశీలించారు.రికార్డుల నమోదు,వైద్య సేవల్లో నాణ్యత ప్రమాణాల తీరుపై ఆరా తీశారు.ఆస్పత్రిలో అందిస్తున్న వైద్యసేవలను అన్నింటినీ పరిగణలోకి తీసుకొని గ్రేడింగ్ పద్ధతిన ర్యాంకులను ఇస్తామని చెప్పారు.తద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆస్పత్రి అభివృద్ధికి ఉపయోగపడుతూ ఉందని వివరించారు.ఆస్పత్రి నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుప్రత్రి సూపరిండెంట్ ప్రమీల,డాక్టర్లు అమృత రాంరెడ్డి,మోహన్ రెడ్డి, నర్సింగ్ స్టాఫ్ జులియానా,ఐసిఎన్ మీనాలు ఉన్నారు.

## బిఆర్ఎస్ పార్టలో చేరిక



**ముత్తారం ఫిబ్రవరి 17(జనంసాక్షి)**ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన దొరి రాజ్ కుమార్ మంగళవారం కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి అతనికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడుస్తున్నా,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. మహిళలకు రూ. 2500, పెన్షన్ రూ. 4000కు పెంపు, కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్‌లో తులం బంగారం వంటి హామీలు ఏవీ అమలు కాలేదని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మి మోసపోయామని ముత్తారం మండల ప్రజలు బాధపడుతున్నారని అన్నారు. కేసీఆర్,పుట్ట మధుకర్ నాయకత్వాన్ని ప్రజలు కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు అత్తే చంద్రమౌళి, సుధాటి రవీందర్ రావు, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు నూనె కుమార్,సల్ల రమేష్, తోపాటు తదితరులు పాల్గొన్నారు

## కమ్మర్పల్లిలో కేసిఆర్ జన్మదిన వేడుకలు



**కమ్మరపల్లిఫిబ్రవరి17(జనంసాక్షి)** మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో మంగళవారం రోజున కేసీ ఆర్ జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రేగుంట దేవేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు రాష్ట్ర బడుగు బలహీన ఆశాజ్యోతి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకో వాలని ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని భగవం తున్నీ ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బద్దంటిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగ ముందస్తు పనులను ప్రారంభించండి



బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీ

**బోధన్, ఫిబ్రవరి 17 ( జనంసాక్షి ) :** రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని అధికారులు పండుగకు ముందు నుండే పనులను ప్రారంభించాలని బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీ, ఎంఐఎం కౌన్సిలర్లు మంగళవారం బోధన్ మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణకు వినతిపత్రం అందించారు. పండుగకు కొద్ది రోజుల ముందే మున్సిపల్ అధికారులు పలు పనులు చేపట్టడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అందువల్ల రంజాన్ మాసం ప్రారంభం అయిన వెంటనే పనులను చేపట్టాలన్నారు. ఈ మేరకు స్మశాన వాటిక తో పాటు ప్రార్థన స్థలాల వద్ద పారిశుధ్య పనులు చేపట్టడంతో పాటు రోడ్ల విషయంలో ప్రత్యేక దృష్టిసారించి మొరం వేయించాలని ఆయన కోరారు. అలాగే పట్టణంలో దోమల బెడద విపరీతంగా పెరిగిందని దాంతో చిన్నపిల్లలకు జ్వరాలు వస్తూ నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. అయితే తనవంతుగా రెండు ఫాగింగ్ మిషన్లను అందించేందుకు సిద్ధంగా ఉన్నానని అందువల్ల మున్సిపల్ అధికారులు వెంటనే పట్టణంలో దోమల మందును పిచికారి చేయించాలని ఆయన కోరారు. పట్టణ అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పార్టీలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి పరుచుకునే విధంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సహకారంతో ఎంఐఎం పెద్దల ఆశీర్వాదంతో బోధన్ మున్సిపాలిటీ అభివృద్ధి బాటలో పయనించేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ప్రజలు సైతం పారిశుధ్య విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని తమ ఇంటి పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు. రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకొని ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని చర్యలు తీసుకుంటామని బోధన్ మున్సిపల్ వైస్ చైర్మన్ మీర్ ఇలియాస్ అలీ అన్నారు. ఆయనతోపాటు ఎంఐఎం కౌన్సిలర్లు అలీముద్దీన్ రజా, వలీయుద్దీన్, పెద్దలు ఉన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

### రామాలయంలో ప్రత్యేక పూజలు



**గంభీరావుపేట ఫిబ్రవరి 15 (జనం సాక్షి)**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు  మండలంలోని మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో రామాలయంలో జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు, వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి మళ్ళీ అధికారం చేపట్టి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ప్రజల అందాల దండలతో మళ్ళీ ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటస్వామి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, సెస్ డైరెక్టర్ నారాయణరావు, టౌన్ అధ్యక్షులు వెంకట్ యాదవ్,  వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**చొప్పదండి, ఫిబ్రవరి 17 (జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి టిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కెసిఆర్ జన్మదిన వేడుకలను చొప్పదండి పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి పట్టణ శాఖ అధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్ లఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు .కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై అహర్నిశలు కృషి చేసి చావుకి ఎదురెల్లి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని కొనియాడారు .సాధించిన తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే క్రమంలో ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చరిత్రలో శిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు .తెలంగాణ రాష్ట్ర సాధకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని వారు పేర్కొన్నారు .కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి,మాజీ సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి ,మాజీ కౌన్సిలర్లు కొత్తూరు మహేష్ మాదూరి శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి మాచర్ల సౌజన్య వినయ్ ,సిపల్లి గంగయ్య, లోక రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఫంక్షన్ హాల్ పనులకు టెండర్ పిలవాలి పురం శేఖర్



**ఎడపల్లి, ఫిబ్రవరి 17 ( జనంసాక్షి ) :** ఎడపల్లి మండల కేంద్రంలో రూర్బన్ పథకం కింద నిర్మించిన ఫంక్షన్ హాల్ పనులు చేపట్టాలంటే టెండర్ ద్వారానే చేపట్టాలని మంగళవారం 9వ వార్డ్ మాజీ మెంబర్ పురం శేఖర్ పంచాయతీ కార్యదర్శి నాగరాజు గౌడ్ కు వినతిపత్రం అందించారు. అయితే గ్రామానికి చెందిన కొందరు అక్రమార్జనే ధ్యేయంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఫంక్షన్ హాలులో పలు పనులు చేపట్టి దాని నిర్వహణ బాధ్యతను తీసుకునేందుకు ప్రయత్ని స్తున్నట్లు సమాచారం అందిందని ఆయన స్పష్టం చేశారు. అయితే అలా కాకుండా ఫంక్షన్ హాల్ మరమ్మత్తు పనులకు టెండర్ పిలిచి పారదర్శకంగా పనులు చేపట్టి నిర్వహణ బాధ్యత విషయంలో సైతం టెండర్ ద్వారానే చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కొంతమంది అధికారాన్ని అడ్డం పెట్టుకొని రూర్బన్ పథకం కింద నిర్మించిన ఫంక్షన్ హాల్ నిర్వహణ బాధ్యతను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని అందువల్ల ఎట్టి పరిస్థితుల్లో వారిని నివారించి టెండర్ పిలిచి గ్రామపంచాయతీ అభివృద్ధికి సహకరిం చాలని పురం శేఖర్ కోరారు.

## అనారోగ్య బాధితులకు అండగా మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గ పరిధిలోని  మల్హార్ రావు మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన తాళం విమల రూ.2.50 లక్షలు ఎల్ఓసి మంజూరు చేసి ఇప్పించారు. విమల నిమ్స్ ఆస్పత్రిలో అనారోగ్యంతో చేరి చికిత్స  పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి  2.50 లక్షలు  మంజూరు చేయించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి  సహాయకులు మంగళవారం వారికి ఎల్ఓసి మంజూరు కాపీని హైదరాబాద్ లో  అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు సదరు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## వార్డు మెంబర్లు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### బోధన్ ఎంపీడీవో కె కిషోర్



**బోధన్, ఫిబ్రవరి 17 ( జనంసాక్షి ) :** ప్రభుత్వం గ్రామపంచాయతీ సుపరిపాలన సాగించాలని లక్ష్యంతో పంచాయతీ వార్డు మెంబర్లకు అందిస్తున్న శిక్షణను వార్డు మెంబర్లు సద్వినియోగం చేసుకోవాలని బోధన్ మండల అభివృద్ధి అధికారి కిషోర్ స్పష్టం చేశారు. మంగళవారం బోధన్ ఎంపీడీవో హాలులో మొదటి విడతగా ఎంపిక చేసిన వార్డ్ మెంబర్లకు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కిషోర్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీలో వార్డ్ మెంబర్ల పాత్ర, వారి విధులు, వారు చేపట్టే పనుల గురించి శిక్షణ తరగతులలో నిష్ణాతులచే తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. అందువల్ల వార్డు మెంబర్లు ఐదు రోజుల పాటు అందించే శిక్షణను శ్రద్ధగా తీసుకొని తమ గ్రామ పంచాయతీలో వాటిని అమలు చేయాలని ఆయన కోరారు. ప్రజలకు మెరుగైన పాలన అందించాలంటే వార్డు మెంబర్ల పాత్ర కీలకంగా ఉంటుందని అందువల్ల వార్డ్ మెంబర్లు ప్రభుత్వం అందించే శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కిషోర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ యెల్ల వేణు, అధికారులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## కుమ్మన్ పల్లిలో పర్యటించిన సాలూర ఎంపీడీవో



**బోధన్, ఫిబ్రవరి 17 ( జనంసాక్షి ) :** సాలూర మండలంలోని కుమ్మన్ పల్లిలో మంగళవారం మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పర్యటించారు. ఈ మేరకు గ్రామంలోని పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో విద్యార్థులకు ఉపాధ్యాయులు అందిస్తున్న విద్యాబోధన తీరును పరిశీలించారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు అందిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించి విద్యార్థులకు స్వయంగా ఆయనే వడ్డించారు. మధ్యాహ్న భోజన విషయంలో ఏజెన్సీ సభ్యులు ఎలాంటి రాజీ లేకుండా నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందిం చాలని ఆయన ఆదేశించారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంకు ఎంతమంది పిల్లలు వస్తున్నారో అంగన్వాడి టీచర్ ను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో పాటు గర్భిణి, బాలింతలకు మంచి పౌష్టికారాన్ని క్రమం తప్పకుండా అందించాలని లేకుంటే శాఖా పరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో స్పష్టం చేశారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ పథకం ఇండ్లను సైతం ఎంపీడీవో శ్రీనివాస్ పరిశీలించారు. ఆయన వెంట సాలూర ఎంపిఓ మద్దిలేటి, అంగన్వాడి టీచర్ పద్మ తదితరులు ఉన్నారు.

## కిక్ బాక్సింగ్‌లో స్టేట్‌కి సెలెక్ట్ అయిన రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు



**ముస్తాబాద్ ఫిబ్రవరి 17 (జనం సాక్షి)**సిరిసిల్ల జరిగిన సీఎం కప్ 2026 డిస్ట్రిక్ట్ లో గోల్డ్ మెడల్ సాధించి స్టేట్ కి సెలెక్ట్ అయిన ముగ్గురు విద్యార్థులు .అండర్ 60 కేజీ గర్ల్స్  అయేషా అండర్ 63కేజీ బాయ్స్ సృజన్ .అండర్ 69 కేజీ బాయ్స్ రిశ్విత్.డిస్ట్రిక్ లెవెల్ లో ముగురికి సృజన్, రిశ్విత్ ,అయేషా కి బంగారు పథకాలు  ముగ్గురు అఖిల్, అలీషా ,వర్షిత కి వెండి పథకాలు వచ్చాయి.బంగారు పథకాలు వచ్చిన వారిని స్టేట్ లెవెల్ కి పంపించడం జరుగుతుంది.ఈ యొక్క పథకాలను అజ్మీరా రాందాస్  చేతుల మీదుగాఅందుకోవడం జరిగింది ఈ యొక్క పోటీలకు రాఘవేంద్ర స్కూల్ కిక్ బాక్సింగ్ కోచ్ వోడ్నాల శ్రీనివాస్ , కరెస్పాండంట్ నరేష్ హెడ్ మాస్టారు మంజుల, అపర్ణ , ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసారు.ఇలాంటి ఎన్నో పథకాలు సాధిస్తాం అని కరెస్పాండంట్ తెలిపారు.

## ఘనంగా కేసిఆర్ జన్మదిన వేడుకలు

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17,(జనం సాక్షి)**మండలం లోని గోదూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మ దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు ఎలాల దశరతం, మాజీ ఉప సర్పంచ్ నల్ల తిరుపతి, పురుషోత్తం, ఎండీముజీప్, ఒడ్డం శ్రీనివాస్కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్ లు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్



**చిగురుమామిడి ఫిబ్రవరి17(జనంసాక్షి):**గ్రామాల అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తుందని,శిక్షణ తరగతులను వినియోగం చేసుకోవాలని సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల సర్పంచులకు వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం నుండి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్ తోపాటు 16గ్రామాల సర్పంచులు హాజరయ్యారు. సర్పంచలకు 5రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారని,అందులో గ్రామ పాలన, నిధుల వినియోగం,అభివృద్ధి పనులపై సమగ్ర అవగాహనతో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,సర్పంచ్ లు బోయిని రమేష్, గోగురి లక్ష్మి రెడ్డి,గడ్డం రమాదేవి రెడ్డి, కాటం సంపత్ రెడ్డి,ఆకవరం భవాని,జంగా శిరీష రెడ్డి,కొంకట మౌనిక, అల్లెపు సంపత్,అలువాల శంకర్,సాంబారి భారతమ్మ, గూళ్ల రజిత,సన్నీల్లా కవిత,చింతపూల నరేందర్,ఒంటెల కిషన్ రెడ్డి,గునుకుల మధుసూదన్ రెడ్డి, పీచు సత్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు.

## దోమల నివారణకు స్ప్రే చేయించిన సర్పంచ్



**మంథని, (జనంసాక్షి) :** దోమల ఉద్ధృతి తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సింగిరెడ్డి పల్లె గ్రామ పంచాయతీ పరిధిలో మంగళవారం సాయంత్రం దోమల నివారణ చర్యలకు శ్రీకారం చుట్టారు. గ్రామ సర్పంచ్ జూల యమున శ్రీనివాస్ స్వయంగా దోమల మందు స్ప్రే కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, పాలకవర్గ సభ్యులు, జిపి సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్‌పల్లి పట్టణంలో కలుషిత నీరు

### అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలవిజ్ఞప్తి



**మెట్ పల్లి ఫిబ్రవరి17(జనం సాక్షి )**మెట్ పల్లి పట్టణంలోని 14వ వార్డులో మిషన్ భగీరథ నల్ల ద్వారా వచ్చే తాగునీరు కలుషితంగా వస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తమౌతున్నారు.ముఖ్యంగా ఆ వార్డుకి సంబందించి కిరాయికి ఉంటున్న కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి.వార్డు లోని గృహిణి ఎశమేని నాగవ్వ మాట్లాడుతూమేము దాదాపు కొన్ని రోజుల క్రితం నుండి కిరాయికి ఉంటున్నామని ఈ ఇంట్లో బోర్ లేనందున నల్ల నీరే మా కుటుంబానికి ఆదారం కానీ ఇలా మురికి, కలుషిత నీరు వస్తే త్రాగడానికి, స్నానానికి, వంటకు, బట్టలు ఉతకడానికి ఎలా ఉపయోగించాలి అని ఆవేదన వ్యక్తం చేశారు.చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలకు ఈ పరిస్థితి మరింత ప్రమాదకరమని తెలిపారు. కలుషిత నీరు వల్ల అనారోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎశమేని నాగవ్వ తో పాటు స్థానిక ప్రజలుఅధికారులకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించినీటి నాణ్యతను పరీక్షించాలనిపైప్‌లైన్లను పరిశీలించాలనిశుద్ధమైన తాగునీరు సరఫరా చేయాలనిడిమాండ్ చేస్తున్నారు.పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## విద్యార్థులతో సమీక్ష చేసిన ఎంఈఓ



**పెద్ద కొడప్గల్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని వడ్లం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంఈఓ ప్రవీణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు చక్కగా కష్టపడి చదివి 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఒక్కొక్క సబ్జెక్టు వారీగా విశ్లేషణ చేస్తూ మంచి ఫలితాలు కోసం సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మీవల్లభరావు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# నేరాల నివారణలో సీసీ కెమెరాలు కీలకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (జనం సాక్షి)**నేరాల నివారణలో సీసీ కెమెరాలు కీలకం మోతె గ్రామ ప్రజల సహకారంతో 05 సోలార్ సీసీ కెమెరాల ప్రారంభం నేరాల నియంత్రణ మరియు ప్రజల భద్రతను బలోపేతం చేయడంలో సీసీ కెమెరాలు అత్యంత సమర్థవంతమైన సాధనమని లింగంపేట్ పోలీసులు తెలిపారు. లింగంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతె గ్రామంలో గ్రామస్తుల స్వచ్ఛంద సహకారంతో ఏర్పాటు చేసిన 05 ఆధునాతన సోలార్ సీసీ కెమెరాలను లింగంపేట్ ఎస్ఐ పి. దీపక్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ, సీసీ కెమెరాలు గ్రామంలో 24 గంటలపాటు నిరంతర నిఘా నిర్వహిస్తూ నేరాల నివారణలో కీలక పాత్ర పోషిస్తాయని, నిందితులను వేగంగా గుర్తించి పట్టుకోవడంలో పోలీసులకు ఎంతో సహాయపడతాయని తెలిపారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని, గ్రామ భద్రతను మరింత పటిష్టం చేయడంలో ఇవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.మోతె గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందనీయమని, ప్రజలు మరియు పోలీసులు సమన్వయంతో పనిచేస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని తెలిపారు. ఈ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే ప్రతి కదలికపై నిఘా ఉండి, అనుమానాస్పద వ్యక్తులను త్వరితగతిన గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని వివరించారు.అదేవిధంగా ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, ముఖ్యంగా తెల్లవారుజామున లేదా రాత్రి వేళల్లో బయటకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాలని, ఎవరైనా అనుమా నాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ముందుకు వచ్చిన మోతె గ్రామస్తులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ప్రత్యేకంగా అభినందిస్తూ, జిల్లాలోని ప్రతి గ్రామం సీసీ నిఘాలోకి రావడానికి ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ పోలీస్ సిబ్బంది మరియు మోతె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తన్నీరు బాపూరావు



ముస్తాబాద్ ఫిబ్రవరి 17( జనం సాక్షి) తెలంగాణ రాష్ట్ర మొదటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోతుగల్ సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపూరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకతెలంగాణ ఉద్యమానికి ప్రాణం.ప్రజల హక్కుల కోసం జీవితాన్ని అంకితంచేసిన మహానేత.అలాంటి మహోన్నత నాయకుడు, కేసీఆర్ గారి జన్మదిన సందర్భంగా కోట్లాది తెలంగాణ ప్రజల తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. అన్యాయాలపై అగ్ని లాంటి పోరాటం రైతు బంధు రూపంలో రైతుకు అండ. మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి నీటి హక్కు. పేదల గూళ్లకు ఆశ్రయం. విద్యార్థులకు భవిష్యత్తు బాటలు.ప్రతి నిర్ణయం వెనుక ప్రజల పట్ల ప్రేమ.ప్రతి అడుగులో తెలంగాణ అభివృద్ధి లక్ష్యం? మీ దూరదృష్టి నాయకత్వం వల్లే తెలంగాణ దేశానికి ఆదర్శ రాష్ట్రంగా నిలిచింది.మీ ఆరోగ్యం బాగుండాలని, మీరు మరెన్నో సంవత్సరాలు ప్రజలకు మార్గదర్శకులుగా ఉండాలని మనసారా కోరుకుంటున్నాం. తెలంగాణ గర్వకారణం కేసీఆర్ ప్రజల ఆశల దీపం కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తి కేసీఆర్ మీ ఆశయాలు చిరస్మరణీయం.మీ సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. అన్నారు కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## కమాన్ పూర్‌లో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** కమాన్ పూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి , బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని, మంగళవారం కమాన్ పూర్ ప్రాథమిక ఆసుపత్రి ఆవరణలో మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆదేశానుసారం కమాన్ పూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణి చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, వార్డ్ సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తొలి సీఎం కెసిఆర్ జన్మదినంగా పండ్ల పంపిణీ



**ఆర్మూర్,ఫిబ్రవరి 17(జనంసాక్షి):**బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుక సందర్భంగా ఆర్మూర్ పట్టణంలో పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,పండ్ల పంపిణీతో మంగళవారం ఘనంగా జరిపారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర చారిత్రాత్మకమని,రాష్ట్ర అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం ఆయన చూపిన దారిలోనే ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ .కౌన్సిలర్లు నాదీమ్,పృధ్వి, అజిమ్, సీనియర్ నాయకులు సుంకరి రవి, మీరా శ్రవణ్,మందుల పోశెట్టి,ఎస్ఆర్ రమేష్,బిఆర్ఎస్ ఆర్మూర్ మండల యువజన అధ్యక్షులు అగ్గు క్రాంతి,టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షు లు జన్నపల్లి రంజిత్, మైనార్టీ నాయకులు మాలిక్ బాబా, ఆరిఫ్ ఖాన్,ఖరీం నాయకులు యం.జె రామ్,కళ్యాణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మల్లాపూర్ సర్పంచ్ లక్ష్మణ్‌కు ఘన సత్కారం



**మల్లాపూర్, ఫిబ్రవరి17 (జనంసాక్షి)** మల్లాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్‌ను ప్రముఖ జర్నలిస్ట్, తెలంగాణ మీడియా అకాడమీ ఏఐ జర్నలిజం శిక్షణ తరగతుల బోధకుడు ముద్దం నరసింహ స్వామి ఘనంగా సత్కరించారు. మల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సర్పంచ్‌కు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నరసింహ స్వామి మాట్లాడుతూ.. మల్లాపూర్‌ను జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో రాజకీయాలకు అతీతంగా, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ఆయన సర్పంచ్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ఎదులాపురం శంకర్, వ్యాపారవేత్త లక్ష్మిరాజం, రాజు కుమార్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ వెంకటస్వామిపై దాడి దుర్మార్గం..

## - కాంగ్రెస్ నాయకులు దుబాసి మల్లేష్..

**గోదావరిఖని, జనంసాక్షి :** మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీకి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా మున్సిపల్ కార్యాలయానికి వెళ్తున్న రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి పైన బాల్క సుమన్ ఆయన గుండాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుబాసి మల్లేష్, (ఐఎన్‌టీయూసీ) నాయకులు రాచకొండ కోటేశ్వర్లు, పెద్దపల్లి జిల్లా ప్రధానకార్యదర్శి గడ్డం మధు తెలిపారు.ఈ దాడి పోలీసు వైఫల్యమేనని వారు పేర్కొన్నారు.మంత్రి వచ్చే సమయంలో గుండాలందరూ గుమ్మిగుడి ఉండటంతో..వేరేవైపు నుంచి మంత్రిని తీసుకువెళ్లడం పోలీసు ఔన్నత్యానికే వదిలేస్తున్నామని పేర్కొన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉండి దోచుకోవడమే ధ్యేయంగా పనిచేసిన బాల్క సుమన్‌కు ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా తన వ్యవహార శైలి మారడం లేదని, ఏకంగా రాష్ట్ర మంత్రిపైనే రాళ్లతో దాడి చేయడం దుర్మార్గమని తెలిపారు.వెంటనే ఈ దాడికి పాల్పడిన వారిలో ఎవరెవరైతే ఉన్నారో వారి మీద ఎస్సీ,ఎస్టీ యాక్ట్ పెట్టి అరెస్టు చేయాలని పోలీసు వారిని డిమాండ్ చేస్తున్నామని వారు పేర్కొన్నారు.

## వేములవాడలో గులాబీ సంబరం

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

### భీమన్న సన్నిధిలో కోడెమొక్కులు కేసీఆర్ పేరిట ప్రత్యేక పూజలు చేసిన బిఆర్ఎస్ శ్రేణులు



**వేములవాడ, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణ బిఆర్ఎస్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులంతా కలిసి స్థానిక భీమేశ్వర ఆలయాన్ని సందర్శించారు. చంద్రశేఖర రావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ భీమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడెమొక్కులు చెల్లించుకున్నారు.?అనంతరం పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున గుమిగూడి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా "జై కేసీఆర్.. జై జై కేసీఆర్.. లాంగ్ లీవ్ కేసీఆర్" అంటూ చేసిన నినాదాలతో తెలంగాణ చౌక్ మార్మోగింది. గులాబీ జెండాలతో పార్టీ శ్రేణులు చౌక్ ప్రాంతాన్ని సందడిగా మార్చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన కౌన్సిలర్‌కు ఘన సన్మానం

**వేములవాడ, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):** ఈనెల 11న జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన గుడిసె సంతోష కరుణాకర్ గెలుపొందగా వారిని ఘనంగా సన్మానించారు. వేములవాడ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు నూతన కౌన్సిలర్ గా గుడిసె సంతోష కరుణాకర్ ను అయ్యోరుపల్లి గ్రామస్తులు పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గుడిసె సంతోష మాట్లాడుతూ 3 వ వార్డు ప్రజలు మాకు ఓటు వేసి గెలిపించి నందుకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా మూడో వార్డు వెనుకబడిపోయిందని, ఎలాంటి అభివృద్ధి పనులు జరగలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పేరుకుపోయిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకోవడానికి కృషి చేస్తానని అన్నారు. వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని వాటిని ముందస్తుగా పూర్తి చేస్తామని అన్నారు. వార్డు ప్రజల సహకారంతో అయ్యోర్ పల్లి, లక్ష్మీపూర్, ఇందిరానగర్ గ్రామాలను అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ యువకులు, తదితరులు ఉన్నారు.





## టీబీజీకేఎస్ కార్యాలయంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఉద్యోగ ప్రదాత కెసిఆర్ పది కాలాలపాటు ఆయురారోగ్యాలతో జీవించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామమూర్తి ఆకాంక్షించారు. మంగళవారం గోదావరిఖని లోని టీబీజీకేఎస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన కేసీఆర్ జన్మదిన వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ ఉపాధి వనరుగా నిలిచిన సింగరేణి సంస్థలు కాంగ్రెస్ టిడిపి ప్రభుత్వాలు రద్దు చేసిన డిపెండెంట్ ఉద్యోగాలను తిరిగి ప్రవేశపెట్టిన కేసీఆర్ పట్టుదలను కోల్ బెల్ట్ ప్రజానీకం ఎప్పటికీ మర్చిపోదని అన్నారు. ఐదువేలకు పైగా నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలను కల్పించిన ఘనత కూడా కేసీఆర్ కే దక్కిందని, పారిశ్రామిక ప్రాంతంలో తాగునీటి సౌకర్యాలను మెరుగుపరిచాడని తెలిపారు. కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన బిఆర్ఎస్ ను తిరిగి అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.రామగుండం డివిజన్ వన్ ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో చెల్పూరి సతీష్, పొలాడి శ్రీనివాసరావు, ఇందూరి సత్యనారాయణ, ప్రవీణ్ కుమార్, చల్లా రవీందర్ రెడ్డి, మొదుంపల్లి రాజేశం, ఉప్పులేటి తిరుపతి, కొండ్ర అంజయ్య, జనగామ మల్లేష్, పల్లె సురేందర్, దిడ్డి లక్ష్మణ్, అప్సర్‌పాష, అడ్డగట్ల గోపి, కళాధర్‌రెడ్డి, కొయ్యడ మల్లేష్, నూతి రాజ్‌కుమార్, మల్లారెడ్డి, అనురాజ్, భాస్కర్, దేవేందర్, సురేష్, అధిక సంఖ్యలో టీబిజికెస్ శ్రేణులు పాల్గొన్నారు.



## సీఎం కప్ కరాటే పోటీలకు షోటోకాన్ విద్యార్థుల ఎంపిక

**గోదావరిఖని, జనంసాక్షి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ కరాటే డిస్ట్రిక్ట్ సెలెక్షన్స్ లో గోదావరిఖని కి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు ఎంపికయ్యారు సుమారు 90 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనగా అండర్ 14-15 విభాగంలో టింగు జయ సాయి చరణ్(కృష్ణవేణి టాలెంట్ స్కూల్), థౌడబోయిన సన్విత్, దేవదూత్ హయత్(కృష్ణవేణి టాలెంట్ స్కూల్).బంగారు పతకం సాధించారు. ఈనెల 22 నుండి 23 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగబోయే రాష్ట్ర స్థాయి పోటీలల్లో,పెద్దపల్లి జిల్లా తరుపున ప్రతినిత్యం వహిస్తారు గెలుపొందిన విద్యార్థులను కరాటే కోచ్ పసునూటి చందును పాస్‌కి ఇండియా చీఫ్ రచ్చ శ్రీనుబాబు,సీనియర్ మాస్టర్స్ పసునూటి శంకర్, కరాటే శ్రీనివాస్, తగరపు శంకర్, క్లబ్ సెక్రటరీ యూసుఫ్, సీనియర్ పాత్రికేయులు బొంకూరి మధు, టీ.రాజ్‌కుమార్,స్థానిక 43వ డివిజన్ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ కరాటే విద్యార్థుల తల్లిదండ్రులు పత్యేకంగా అభినందించారు.



## మున్సిపల్ చైర్మన్‌కు

# ఘన సన్మానం

**ఎలిగేడు,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** నూతనంగా సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మెన్ గా ఎన్నికైన బిరుదు కృష్ణను ఎలిగేడు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు బిరుదు కృష్ణ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎలిగేడు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే కీర్తి శేషులు బిరుదు రాజమల్లు కుమారుడు బిరుదు కృష్ణ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేయడం చాలా సంతోషం అన్నారు. గతంలో ఎమ్మెల్యే గా ఉన్న బిరుదు రాజమల్లు కు బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశాజ్యోతిగా మంచి పేరు ఉందని అన్నారు.చైర్మన్ గా రాజమల్లు కుమారుడు బిరుదు కృష్ణకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించింది అని దీనికి సహకరించిన ఎమ్మెల్యే విజయరమణా రావుకు ఎలిగేడు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమములో మండలం కాంగ్రెస్ పార్టీ నాయకుడు సామ రాజేశ్వర రెడ్డి ,లాలపల్లి సర్పంచ్ ఏలేటి వెంకటరెడ్డి ,కేడీసీసీ బ్యాంక్ జిల్లామాజీ డైరెక్టర్ కల్లెపల్లి జానీ,వాల్మీకి బోయ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు గుడుగుల మహేందర్ ,మాజీ సర్పంచులు కొండ తిరుపతి గౌడ్ ,చిగురుల క్రాంతి కుమార్ ,బాసంపల్లి కొండయ్య,మాజీ ఉప సర్పంచ్ రాజు,కట్ల ప్రకాశ్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి గణిత సెమినార్ కు

# ఎంపికైన అకెనపల్లి శివ జ్యోతి



**ఎలిగేడు,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** ఈనెల 19న హైదరాబాదులో నిర్వహించే రాష్ట్ర స్థాయి గణిత సెమినార్ కు మండలంలోని సుల్తానాపూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి శివ జ్యోతి ఎంపికైంది. శివ జ్యోతి గత 25 సంవత్సరాలుగా గణితాన్ని బోధిస్తున్నారు. గణితాన్ని నేర్చుకొని దాన్ని నిజజీవితంలో దాని యొక్క ఉపయోగం ఎంతగానో ఉపయోగపడు తుందని విషయాన్ని పిల్లలకు తెలియజేయడం ద్వారా ఎక్కువ శ్రద్ధగా నేర్చుకుంటారు..గణితం అర్థం చేసుకోవడం అంటే కేవలం ఫార్ములాలు గుర్తుపెట్టుకోవడం కాదు - ఎందుకు ఆ ఫార్ములా పని చేస్తుంది? ఎక్కడ ఉపయోగపడుతుంది? అనే విషయం అర్థం చేసుకోవడం.అనే సెమినార్ ఈనెల 19న హైదరాబాద్ లోని రాష్ట్ర విద్యా పరిశోధన మరియు శిక్షణ మండలి ఎస్సీఈఆర్టీ,సెమినార్ ప్రెసెంట్ చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సెమినార్ ఎంపికైనందుకు ఆర్యవైశ్య ఎలిగేడు మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్ బాబు,భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అక్కినపల్లి నాగరాజు , స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు మల్యాల వేణుగోపాల్, కేశెట్టి లక్ష్మణ్ కుమార్, విజయ ప్రసాద్, పాత శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## కౌన్సిలర్ స్వరూప-రాజుకు శుభాకాంక్షలు..

### - ఈపీ ఆపరేటర్స్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి..



**గోదావరిఖని, జనంసాక్షి :** పెద్దపల్లి మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైనా ఉప్పు స్వరూప-రాజును సింగరేణి ఈపీ ఆపరేటర్స్ యూనియన్ అధ్యక్షులు కట్కూరి శ్రీనివాస్‌రెడ్డి, కట్కూరి రవీందర్‌రెడ్డి, కోమల శ్రీనివాస్, అమీర్‌బేగ్ మర్యాద పూర్వకంగా కలిశారు.అనంతరం శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

జనంసాక్షి

### జూలపల్లిలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆధ్వర్యంలో

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు

### ○ రావుల మల్లన్న ఆలయ అభివృద్ధికి ఒక లక్ష విరాళం





**పెద్దపల్లి,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంగళవారం జూలపల్లి రావుల మల్లన్న గుడి అభివృద్ధికి ఒక 1, లక్ష రూపాయల విరాళం అందజేసిన పెద్దపల్లి మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేతమాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జూలపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత మరియు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా, జూలపల్లి మండల కేంద్రంలోని రావుల మల్లన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి 1,00,000/-ఒక లక్ష రూపాయల విరాళం అందజేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి, బాణసంచా కాల్చి, జూలపల్లి మండల ప్రజల పక్షాన,బిఆర్ఎస్ పార్టీ పక్షాన కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం రఘువీర్ సింగ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,పేదల పెన్నిధి, నిరంతర శ్రామికుడు, కెసిఆర్ జన్మదిన సందర్భంగా ఈరోజు జూలపల్లి మండల కేంద్రంలోని రావుల మల్లన్న ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు గాను, ఆలయ కమిటీకి లక్ష రూపాయలఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని అన్నారు.దైవ సమానులు కెసిఆర్ కి ఆ మల్లన్న దేవుని ఆశీస్సులు ఉండాలనే ఉద్దేశంతోనే, యాదవ సంఘ సభ్యుల కోరిక మేరకు ఈ కార్యక్రమం చేపట్టామనీ తెలియజేస్తూ, గత బిఆర్ఎస్ పార్టీ పాలనలో జూలపల్లి మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామనీ, అందులో భాగంగానే వివిధ గ్రామాల దేవాలయాల అభివృద్ధి జరిగిందనీ, గుర్తుకు చేస్తూ, కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వ ర్యాలతో ఉండాలని, వారు రానున్న కాలంలో మళ్లీ అధికారం చేపట్టి, మరోసారి వారిని ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో జూలపల్లి మండలం లోని వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు పొలగాని సతీష్, పూరెల్ల గంగయ్య గౌడ్, లక్కాకుల శ్రీనివాస్, చొప్పరి శేఖర్ ముదిరాజ్, కన్నం రమేశ్, నారగోని శంకరయ్య, రేషవేని మల్లేశం, కొత్త శ్రీధర్,నిట్టు కొంరయ్య, కత్తెర్ల రాయమల్లు, పుల్ల రవి, సర్పం చులు తొగరు శ్రీనివాస్, మెండ తిరుపతి,సూర ప్రభుదాస్, మచ్చ యాదగిరి, మండల నాయకులు వీసారపు వెంకటేశం, పొట్టాల మల్లేశం, మొగురం రమేశ్, తమ్మడవేణి మల్లేశం, కత్తెర్ల శ్రీనివాస్, కృష్ణమూర్తి, రాజన్న,యాదవ సంఘం నాయకులు కొమ్మ ఐలయ్య,మెండ మల్లేశం,మల్లెత్తుల మల్లేశం, మల్లెత్తుల నర్సయ్య, మారం వెంకటరమణ, దారవేని లింగయ్య, ఆవుల ఐలయ్య, నాయకులు గడ్డమీది శ్రీనివాస్, మద్దెల నరేశ్, తొంటి రాజేశం, అంకూస్ మహమ్మద్, గండు భగవంతరావు, అరికోళ్ల మల్లేశం, నల్లతీగల సతీష్, వేల్పుల సందీప్, బండి రాజిరెడ్డి, మడ్డి శ్రీనివాస్, గుండు సాగర్, అబ్బుమియా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక బద్ధంగా పాఠశాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

పలు అభివృద్ధి పనుల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వస్తువుల కల్పన కొరకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వర్షా కాలం లోపు గ్రౌండ్ లెవెలింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కంప్యూటర్ ఏర్పాటు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. 40 లక్షలతో డ్యూయల్ డెస్క్ కొనుగోలు చేశామని, వీటిని విద్యార్థుల సంఖ్య ఆధారంగా సంబంధిత కెజిబీవీ, ఆదర్శ పాఠశాలలకు కేటాయించాలని కలెక్టర్ ఆదేశించారు. కేజీబీవీ లో కిచెన్ ఆధునికరణ కోసం 20 లక్షల మంజూరు చేశామని అన్నారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి ఆధారంగా బిల్లులు విడుదల చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. సింగరేణి ప్రభుత్వ గ్రామాలలోని పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో సిపిఓ రవీందర్, డి సి హెచ్ ఓ శ్రీధర్, సమగ్ర శిక్ష జిల్లా సమన్వయకర్త పిఎం షేక్, ప్లానింగ్ సెక్టోరియల్ ఆఫీసర్ మల్లేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అందే వివిధ వైద్య చికిత్సలను ప్రజలు వినియోగించుకోవాలి

రూట్ కెనాల్ చికిత్స సేవలు, నవ జాతి శిశు కేంద్రం సేవలు, ఆర్థో సర్జరీ సేవలు , ఆర్థోస్కోపిక్ సర్జరీ సేవలు, 2ఙ ఎకో సేవలు, డయాలసిస్ సేవలు, కంటి సంబంధిత ఫాకో సర్జరీ సేవలు, టి హబ్ సేవలు పూర్తి స్థాయిలో ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.



### ఎనిమిదో వార్డులో చింతల రాజు విజయోత్సవ ర్యాలీ

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా చింతల రాజు భారీ మెజార్టీతో గెలుపొందడంతో మంగళవారం ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం, 8వ వార్డులో భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో 8వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



### సుల్తాన్‌పూర్‌లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్

# 72 వ జన్మదిన వేడుకలు

### హాజరైన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**ఎలిగేడు,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ బిఆర్ఎస్,పార్టీ శ్రేణులు కేసీఆర్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.సుల్తాన్ పూర్ గ్రామ ఆంజనేయ స్వామి దేవస్థానం లో మొదటగా కెసిఆర్ జన్మదిన సందర్భంగా అర్చన పూజలు చేసి అనంతరం మహిళల కోలాటం తో గ్రామ ప్రజలు కార్యకర్తలతో ర్యాలీగా గ్రామ పంచాయితీ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం గ్రామ ప్రజలు పార్టీ శ్రేణుల మధ్య కేసీఆర్ జన్మదిన కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి,మాట్లాడుతూ కెసిఆర్ ప్రాణాలు పనంగా పెట్టి కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడని, ముఖ్య మంత్రిగా ప్రతి ఇంటికి సంక్షేమ పాలన అందించిన మహా నాయకుడని వారి పాలన తిరిగి వస్తేనే ఈ రాష్టం బాగుపడుతుందని తెలిపారు. అనంతరం కేసీఆర్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి మోహన్ రావు,సుల్తాన్ పూర్ సర్పంచ్ కవ్వంపల్లి బాపయ్య,ఉప సర్పంచ్ తానిపర్తి రమేష్ రావు,మాజీ సర్పంచ్ లు కల్లెం లక్ష్మణ్,సమ్మయ్య,మాజీ ఎంపీటీసీలు సంజీవ రావు, పల్లె శ్రీనివాస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పంగ రవి సుల్తాన్ పూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఎలిగేడు మండల లోని వివిధ గ్రామాల బిఆర్యస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు ,గ్రామ ప్రజలు ,పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



### తొ ర్రికొండ ప్రభాకర్ భారీ ర్యాలీ

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తొ రికొండ ప్రభాకర్ విజయం సాధించడంతో, మంగళవారం 9వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రజల ఆశీర్వాదం తీసుకున్నాడు. ఈ సందర్భంగా తొర్రికొండ ప్రభాకర్ మాట్లాడుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో గెలిచిన తాను 9వ వార్డు అభివృద్ధికి నిరంతరం పాటుపడతానని స్పష్టం చేశారు. ఏ సమస్య ఉన్న ఫోను చేస్తే స్పందించి ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. తనను గెలిపించిన తొమ్మిదవ వార్డు అన్ని వర్గాల ప్రజలకు తొర్రికొండ ప్రభాకర్ కృతజ్ఞతలు తెలిపారు.

### అమిరిశెట్టి శ్రావణి రాకేష్ విజయోత్సవ ర్యాలీ



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో 12వ వార్డు ఫార్వార్డ్ బ్లాక్ కౌన్సిలర్ అభ్యర్థిగా భారీ మెజార్టీతో గెలుపొందిన అమిరిశెట్టి శ్రావణి రాకేష్ ప్రమాణ స్వీకార అనంతరం 12వ వార్డులో విజయోత్సవ ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో అమీర్ శెట్టి రాజలింగం అమీర్ శెట్టి తిరుపతి అమిరిశెట్టి మేఘమాల తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఆరవ వార్డులో బాకం సాయి కిరణ్ భారీ విజయోత్సవ ర్యాలీ

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** ఇటీవల జరిగిన రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బాకమ్ సాయికిరణ్ భారీ మెజార్టీతో విజయం సాధించి మంగళవారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆరవ వార్డులో భాకం సాయికిరణ్ భారీ ర్యాలీ నిర్వహించి ఇంటింటికి తిరిగి ప్రజల ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడుతూ ఆరవ వార్డు ప్రజల రుణం తీర్చుకుంటానని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ 24 గంటలు సేవ చేస్తానని స్పష్టం చేశారు. భారీ మెజార్టీతో నన్ను ఆదరించి గెలిపించిన ఆరవ వార్డు ప్రజలకు భాగం సాయికిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో న్యాత రి దేవేందర్ ఆరేపల్లి కిరణ్, ఆరెపల్లి మున్ను ఆరేపల్లి సోహన్ రాజ్ ,న్యాతరి శంకర్ ,న్యాతరి దుర్గయ్య ,న్యాతరి శ్రీనివాస్, కోట సమ్మయ్య ,కోట శ్రీనివాస్ ,కోట రాకేష్ ,ఎనగందుల నాంపల్లి న్యాతరి శ్రీలత, మామిడిపల్లి శ్రీకాంత్, కొంద్ర లడ్డు ఆరెపల్లి ప్రతాప్ తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# మాటలు కాదు పనులు చేసి చూపాలి

## బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జి.వి.రామకృష్ణారావు



**కరీంనగర్ బ్యూరో ఫిబ్రవరి 16 (జనంసాక్షి):** కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికల తర్వాత కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా నిరాశతో చేసిన రాజకీయ నాటకం మాత్రమే అని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణా రావు మాట్లాడుతూ…తన నియోజకవర్గ పరిధిలో హుజురాబాద్, హుస్నాబాద్, జమ్మికుంట, సిరిసిల్ల, వేములవాడ, చొప్పదండి వంటి మున్సిపాలిటీల్లో బీజేపీని గెలిపించలేక పోయిన బండి సంజయ్ ఇప్పుడు ఒకే ఒక్క మేయర్ విజయం మీద అహంకార రాజకీయాలు చేస్తున్నారని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధి గురించి మాట్లాడాల్సింది పోయి కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం కుట్ర అంటూ కల్పిత కథలు చెప్పడం రాజకీయ పరిపక్వత కాదని ప్రజలు అర్థం చేసుకుంటున్నారన్నారు.

**గిఫ్ట్ టు మోదీ" అంటే ప్రజలకు రిటర్న్ గిఫ్ట్ ఎక్కడ?**

మేయర్ పదవి మోదీ, అమిత్ షాలకు గిఫ్ట్ అంటున్నారు. అలా అయితే కరీంనగర్ ప్రజలకు అభివృద్ధి రూపంలో రిటర్న్ గిఫ్ట్ తేవాలి నిజానికి బండి స్వయంగా ఒక మాస్టర్ ప్లాన్ రూపంలో కుట్రను రూపొందించాడు. కరీంనగర్లో మరో శక్తి కేంద్రం ఏర్పడకూడదనే ఉద్దేశంతో బీజేపీ మేయర్ ఏర్పాటుపై బండి సంజయ్ ఆసక్తి చూపలేదన్నారు. కాంగ్రెస్ కు పరోక్షంగా సహాయం చేయడానికి అన్ని రాజకీయ డ్రామాలు చేసి, తన శిబిరంలో ఉన్న ఇద్దరు కార్పొరేటర్లను విడుదల చేశాడు. ఇది అతని కుట్రకు స్పష్టమైన సాక్ష్యం. దాని ద్వారా రాజకీయ ప్రయోజనం పొందాలని అతను భావించాడు, కానీ బీఆర్ఎస్ అది జరిగేలా చేయలేదు. కుట్ర కథలు స్వీయ సానుభూతి డ్రామా బీఆర్ఎస్ ఎప్పుడూ బీజేపీ మేయర్ ఏర్పాటును అడ్డుకోలేదు. బీఆర్ఎస్ 18 మున్సిపాలిటీల్లో విజయం సాధించింది. బీజేపీ కేవలం ఒక్కటే. ఈ వాస్తవాలు మరిచి "బీజేపీనే ప్రత్యామ్నాయం" అని చెప్పడం రాజకీయ అనివేకం అని అన్నారు. కార్పొరేటర్లను ఢిల్లీకి తీసుకెళ్తానని చెప్పడం హాస్యాస్పదం మీరు స్వయంగా కేంద్ర మంత్రిగానే ఉన్నప్పుడు నేరుగా నిధులు తెచ్చే బాధ్యత మీది 7 సంవత్సరాలు ఎంపీగా, 2 సంవత్సరాలు మంత్రిగా ఉండి కరీంనగర్ కు తీసుకొచ్చిన ప్రధాన ప్రాజెక్ట్ ఏఆర్ఎస్ ఎప్పుడూ అభివృద్ధి రాజకీయాలనే చేస్తుంది. నిరాధార ఆరోపణలు, ఊహా కథలు, భావోద్వేగ ప్రసంగాలు ప్రజలను నమ్మించ లేవని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**ఆర్మూర్,ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం ఎర్రవల్లి నివాసంలో జీవన్ రెడ్డి కేసీఆర్ కి పుష్పగుచ్ఛం అందజేసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేసీఆర్ ని శాలువాతో సత్కరించి, ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, తెలంగాణ ప్రజల కోసం ఆయన మార్గదర్శకత్వం ఎల్లప్పుడూ కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు..

### రామాలయంలో ప్రత్యేక పూజలు..

**గంభీరావుపేట ఫిబ్రవరి 15 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు మండలంలోని మండల అధ్యక్షుడు వెంకటస్వామిగౌడ్ ఆధ్వర్యంలో రామాలయంలో జన్మదిన సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం తెలంగాణ తల్లి విగ్రహం వద్ద కేక్ కట్ చేశారు, వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి మళ్ళీ అధికారం చేపట్టి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ప్రజల ఆశీస్సులతో మళ్ళీ ముఖ్యమంత్రి పదవి చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటస్వామి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, సెస్ డైరెక్టర్ నారాయణరావు, టౌన్ అధ్యక్షులు వెంకట్ యాదవ్, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ఘనంగా తెలంగాణ మాజీ సిఎం పుట్టినరోజు సంబరాలు

**కథలాపూర్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి)** కథలాపూర్ మండల కేంద్రంలో మంగళవారం రోజున తెలంగాణ ఉద్యమ సారథి తెలంగాణ జాతిపిత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గౌరవ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కేక్ కట్ చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయునది అనంతరం కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు గడ్డం భూమారెడ్డి, మండల సర్పంచ్ లు నాగం భూమయ్య,బద్దం మహేందర్ రెడ్డి,సాంబ నవీన్,రమేష్, మరియు కథలా పూర్ మండల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు,మామిడిపెల్లి రవి, రాజు కుమార్ తాజా మాజీ ప్రజాప్రతితులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 16 (జనంసాక్షి) :** పోరాటల గడ్డపై ఉద్భవించిన వీర పుత్రుడు స్వరాష్ట్ర సాధనలో అలుపెరుగనిపోరాటం చేసిన ఉద్యమ వీరుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం రోజున కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్ లో సంబరాలను నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి స్థానికులకు, బాటసారులకు పూల మొక్కల తో పాటు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ లు మాట్లాడుతూ… తెలంగాణ ఉద్యమ వ్యూహకర్త, బంగారు తెలంగాణ రూపశిల్పి, అపర భగీరథుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. మళ్లీ వారి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని ఆకాంక్షించారు. వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి.రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కార్పొరేటర్ గుగ్గిళ్ళ జయశ్రీ- శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు, బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ విభాగం నాయకులు, డివిజన్ ఇంచార్జీలు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ



- హుజురాబాద్ లో ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు
- కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు

**హుజురాబాద్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** కేసీఆర్ పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం అవతరించిందని పలువుర బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మంగళ వారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా ఆవరణలో మాజీ సీఎం కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ… గత 25 ఏళ్ల క్రితం జనబలం, గుండె బలంతో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేసి అవమానాలు, ప్రతికూల ఫలితాలను ఎదుర్కొని తెలంగాణ కలను సాకారం చేసిన తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణలోని ఏ మూలకు వెళ్లి పలకరించినా అన్ని వర్గాలు కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నాయని అన్నారు. తెలంగాణ అనే పసిగుడ్డును తిరిగి ఆయన చేతిలో పెట్టడమే కేసీఆర్ కు మనం ఇచ్చే బహుమానం అని అన్నారు. కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా గులాబీ సైనికులందరం పనిచేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు గందె శ్రీనివాస్, కేసీరెడ్డి లావణ్య నరసింహారెడ్డి, ప్రతాప మంజుల కృష్ణ, మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, నాయకులు తాళ్ల పెల్లి శ్రీనివాస్, అపరాధ ముత్యంరాజు, మారేపల్లి సుశీల, బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి దొంగిలించిన వ్యక్తి అరెస్టు



**కోనరావుపేట (జనంసాక్షి):** కొనరావుపేట మండలంలోని కనగర్తి గ్రామానికి చెందిన రైతు మారుపాక రాజయ్యకు చెందిన పశువుల మేతను సోమవారం రాత్రి నాగారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దొంగతనం చేసి తీసుకెళ్తుండగా ధర్మారం గ్రామం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఉన్న సిసి టీవీ ఆధారంగా అదుపులోకి తీసుకున్నారు.



## ఎల్ఓసి చెక్కు అందజేత..

**ముత్తారం ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**
ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మారుపాక భారతమ్మ అనారోగ్య కారణం చేత నిమ్స్ హాస్పిటల్ చికిత్స పొందుతుండగా హాస్పిటల్ ఖర్చుల కోసం మంత్రిని సహాయం కోరడంతో 1,50,000 రూపాయలను ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సీఎం సహాయక నిధి నుండి నిధులు మంజూరు చేయడంతో మంత్రి వ్యక్తిగత సహచరుడు మంగళవారం బాధిత కుటుంబ సభ్యుడికి ఎల్ఓసీ అందించారు.ఎల్వోసి నిధుల మంజూరుకు సహకరించిన ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత రవాణా సౌకర్యం

### సిరికొండ గ్రామం నుండి కోరుట్ల హాస్పిటల్ కి

**కథలాపూర్, ఫిబ్రవరి 17(జనం సాక్షి)**
కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలోని మన తెలంగాణ ప్రధాత, ప్రజల సంక్షేమం కొరకు పుట్టిన నాయకుడు మన కె. సి. ఆర్. జన్మదిన సందర్భంగా ×మన సిరికొండ గ్రామంలో ఇక నుండి వైద్య పరీక్షల కొరకు కోరుట్ల వెళ్ళే గర్భిణి స్త్రీలకు ఉచిత రవాణా సదుపాయం(ఆటోలో లేదా కారులో) కల్పిస్తున్న మీ× ×మ్యాదరవేణి రామాంజనేయులు× సామాజిక స్పృహ - సామజిక బాధ్యత మన హక్కు అని ఎల్లప్పుడూ తెలియజేసే మన కె. సి. ఆర్. యొక్క ఆశయ సాధనలో భాగంగా నా వంతుగా మన గ్రామం - మన నేల కొరకు ఈ చిన్న ఆలోచనతో మీ ముందుకి వస్తున్న, కాబట్టి ఈ అవకాశాన్ని మన సిరికొండ గ్రామ గర్భిణీ స్త్రీలు సద్వినియోగ పరుచుకోవాలని నా యొక్క హృదయపూర్వక విన్నపం. **సంప్రదించండి: 8500330231**

### పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :**
తెలంగాణ జాతిపిత,ఉద్యమ'ప్రగతి రథసారధి,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి,బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా పెద్దపల్లిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసిన పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తన ప్రాణాన్ని సైతం ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ నేత కేసిఆర్ అని, ఇలాంటి నాయకుడు ప్రజల ఆశీస్సులతో దేవుని దయతో నిండు నూరేళ్లు జీవించి ,తెలంగాణ రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మార్కు లక్ష్మణ్, బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షుడు కొయ్యడ సతీష్ గౌడ్, కౌన్సిలర్ వెన్నం రవీందర్-సుజాత,సలేంద్ర రాముల యాదవ్,మోబిన్, ఖదీర్ ఖాన్, కార్తీక్, మండల పార్టీ నాయకులు బాల్సాని ఈశ్వర్ గౌడ్, తీగల సదయ్య , ముత్యాల రాజయ్య,, సుంచు సది,జై, రామ్ రెడ్డి, పడాల సతీష్ గౌడ్, కాశిపాక వాసు, కానీ నరేష్, పల్లె మధు,ఖాదర్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, బాలసాని నరేష్, ముత్యం లక్ష్మణ్,ధర్మపురి, ప్రేమ్ సాగర్, కిట్టు యాదవ్ తో పాటుగా పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెద్దమ్మను హత్య చేసిన కేసులో నేరస్తునికి జీవిత ఖైదు -10 వేల రూపాయల జరిమానా



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :**
గతంలలో తన పెద్దమ్మను హత్యచేసి చోరికి పాల్పడిన కోధాటి సంపత్ రావు కి పెద్దపల్లి జిల్లా కోర్ట్ జడ్జి కె.సునీత జీవిత ఖైదు తోపాటు, 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం దురుపాక గ్రామంలో నివాసం ఉంటున్న నిందితుడు కోధాటి సంపత్ రావు తన తల్లిదండ్రులు కోదురుపాక గ్రామంలో నివాసం ఉంటున్నాడు. తన తండ్రి చనిపోవడం వలన తల్లి చెంద్రమ్మ ఒక్కతే కుదురుపాక గ్రామంలో నివాసం ఉంటుంది. ముద్దాయి కోధాటి సంపత్ రావు చిన్నప్పటినుండి చదువుకోకుండా జులాయిగా తిరిగేవాడు, తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలు చేసి అట్టి డబ్బులు అయిపోయే వరకు జులాయిగా తిరిగేవాడు, తన చేతిలో డబ్బులు అయిపోయాక 2019 సంవత్సరంలో ముద్దాయి తన ఇంటి ముందు ఉన్న తన పెద్దమ్మ అయినా కోదాటి చంద్రమ్మ ఇంట్లో ఒక్కతే ఉంటున్నది గమనించి, ఆమె మెడలో బంగారం గొలుసు ఉన్నది చూసి, గొలుసును దొంగతనం చేయాలని అనుకొని, చంద్రమ్మ ఇంట్లో ఎవరూ లేనిది చూసి రాత్రిపూట ఇంట్లోకి చొరబడి అక్కడే ఉన్న పీటతో చంద్రమ్మ తలపై కొట్టగా చంద్రమ్మ అక్కడే పడిపోయి చనిపోయినది. వెంటనే ఆమె మెడలో ఉన్న బంగారు గొలుసు లాక్కొని ముద్దాయి సంపత్ రావు అక్కడినుండి పారిపోయాడు అని ముద్దాయి సంపత్ రావు పైచట్టపరమైన చర్యలు తీసుకోవాలని మృతురాలి కొడుకు కొదటి రామారావు ఫిర్యాదు చేయగా అప్పటి సుల్తానాబాద్ ఎస్ఐ రాజేష్ కేసు నమోదు చేయగా, అప్పటి సుల్తానాబాద్ సీఐ మహేందర్ రెడ్డి దర్యాప్తు చేసి ముద్దాయి ని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నేరం రుజువు కావడం తో నేరస్తునికి పెద్దపల్లి జిల్లా కోర్ట్ జడ్జి కె.సునీత కోధాటి సంపత్ రావు కు జీవితకాలం కఠిన కారాగార శిక్ష తోపాటు పదివేల రూపాయల జరిమానా విధించారు అని తెలిపారు. నేరస్తునికి శిక్ష పడడానికి ముఖ్యపాత్ర వహించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి,పెద్దపల్లి డిసిపి బి రానీరెడ్డి, జి. కృష్ణ ఏసీపీ పెద్దపల్లి పర్యవేక్షణ లో సాక్షులను ప్రవేశపెట్టడానికి సహకరించిన సీఐ జి. సుబ్బారెడ్డి సుల్తానాబాద్, ఎస్సై. పి . చంద్రకుమార్, కోర్ట్ కానిస్టేబుల్ పి. శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ , పి.కోటేశ్వర రావు హెచ్ సి లను రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ జాహ్ ఐపిఎస్, (డిఐజి) ప్రాసిక్యూషన్ బృందానికి అభినందనలు తెలిపారు.



## వైభవంగా శివపార్వతుల కల్యాణం

**జనం సాక్షి రాయికల్:**
రాయికల్ మండలంలోని అల్లిపూర్ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ఆవరణంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. శివపార్వతుల కల్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ఎంభారీ గౌతమి వెంకటేష్, మరియు పాలకవర్గ సభ్యులు స్వామివారి కల్యాణానికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావును మర్యాదపూర్వకంగా కలిసిన పెద్దపల్లి నూతన మునిసిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య

**పెద్దపల్లి,ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :**



పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణరావు ని వారి స్వగృహం ఎలిగేడు మండలం శివపల్లి లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,వారి వెంట పెద్దపల్లి మండలం రంగాపూర్ గ్రామ సర్పంచ్ గంట రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముదుసు సాంబిరెడ్డి,తదితరులు ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కోట ఇన్స్టిట్యూట్ విద్యార్థుల అగ్రగామి ప్రతిభ

- మొదటి బ్యాచ్ లోనే జాతీయస్థాయిలో అత్యుత్తమ పర్సంటైల్స్
- విద్యార్థులను అభినందించిన కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**
ఐఐటీ - జేఈఈ మెయిన్స్ 2026 మొదటి బ్యాచ్, మొదటి విడత పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల కావడంతో కరీంనగర్ లోని కోట ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జాతీయస్థాయి లో అగ్రగామి పర్సంటైల్స్ సాధించి ప్రతిభ చాటారని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా కోట విద్యాసంస్థల చైర్మన్ డి.అంజిరెడ్డి మాట్లాడుతూ... మొదటి బ్యాచ్ నుండే అత్యుత్తమ ఫలితాలు సాధించడం విద్యాసంస్థ ప్రతిష్టను మరింత పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా కరీంనగర్లోని కోట ఇన్స్టిట్యూట్లో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కోట విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి మాట్లాడారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కోట ఇన్స్టిట్యూట్ విద్యార్థులు జాతీయస్థాయిలో అద్భుత ప్రతిభ కనబరచడం ఆనందంగా ఉందన్నారు. ఫలితాల్లో జి. సాయి అక్షిత్ 98.15 పర్సంటైల్, ఏ. స్నేహమాదిరి 96.44, జి. కృతిక 95.19, ఏ. అక్షర్ యాదవ్ 95.18, జి. నిఖిల్ శ్రీ వాస్తవ 94.07, సి.హెచ్. హాస్య రెడ్డి 93.85, టీ. విజయ్ యాదవ్ 90.34 పర్సంటైల్స్ సాధించి ప్రతిభ చాటారు. అదేవిధంగా మరెంతో మంది విద్యార్థులు 90 శాతం పైగా పర్సంటైల్స్ సాధించడం విశేషమన్నారు.











మొదటి బ్యాచ్ నుంచే ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతూ ఈ అఖండ విజయాన్ని సాధించామని డాక్టర్ డి. అంజిరెడ్డి తెలిపారు. రెండో విడత జేఈఈ మెయిన్స్కు సిద్ధమవుతున్న విద్యార్థులు సీబీఎస్ఈ, ఎస్సెస్సీ పరీక్షలు పూర్తయ్యాక మరింత శ్రద్ధతో చదివి ఇంకా అధిక పర్సంటైల్స్ సాధించాలని సూచించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం లేకుండా కరీంనగర్లోనే అత్యుత్తమ శిక్షణ అందించి ఐఐటీ లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దుతామని ఆయన పేర్కొన్నారు. విద్యార్థుల విజయాలతో కోట ఇన్స్టిట్యూట్ మరింత ముందుకు సాగుతుందని, రాబోయే ఫలితాల్లో ఇంకా మెరుగైన ఫలితాలు సాధిస్తామని చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విజయానికి సహకరించిన ప్రిన్సిపాల్, అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.